PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 24-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 81 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ గణాంకాలు అసత్యం: కేటీఆర్

'వడ్డీ లెక్కల్లో కాంగ్రెస్ చెప్పింది కల్పితం' అంటూ కేటీఆర్ విమర్శ

కాగ్ తాజా నివేదికతో సీఎం రేవంత్ వ్యాఖ్యలు తప్పుబట్టబడ్డాయని ఆరోపణ

బీఆర్ఎస్ పాలనలో అప్పులు తక్కువ, కాంగ్రెస్ కాలంలో భారీగా పెరిగినట్లు కేటీఆర్ వ్యాఖ్య

"ప్రతి నెలా వడ్డీలకే వేలు కోట్లని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అంటూ విమర్శ

కొత్తగా తీసుకున్న అప్పులు ఎవరి వద్దకు వెళు_న్నాయో కాంగ్రెస్ బహిర్గతం చేయాలని డిమాండ్

హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపైనా, గత ప్రభుత్వం తీసుకున్న అప్పులపైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రులు చెబుతున్న అంకెలన్నీ సరైని వాస్తవాలు కాదని, అవి పూర్తిగా తప్పుదారి పట్టించే విధంగానే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్న ఈ 'అసత్య గణాంకాలు' కాగ్ తాజా నివేదికతో పూర్తిగా ఖండితమయ్యాయని అన్నారు. అక్టోబర్ నెలలో విడుదలైన కాగ్ లెక్కల్లో రాష్ట్ర ఆస్తులు, అప్పులు, వాటిపై చెల్లిస్తున్న వడ్డీల గురించి ఖచ్చితమైన వివరాలు ఉన్నాయని,

## పంచాయతీ ఎన్నికలు

# రిజర్వేషన్లు 50% లోపే



2011 జనాభా - 2024 కులగణన ఆధారంగా రిజర్వేషన్ కేటాయింపు

సర్పంచ్ రిజర్వేషన్ ఆర్డీవోలు, వార్డు రిజర్వేషన్ ఎంపీడీవోలు

రొటేషన్ పద్ధతి కొనసాగింపు, మహిళలకు 50% లాటరీ రిజర్వేషన్

రిజర్వేషన్ గెజిట్‌లు 24వ తేదీ ఉదయం 10 లోపు సమర్పణ

హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసే ప్రక్రియకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. శనివారం జారీ చేసిన ఎంఎస్ నెం.46 జీవో ప్రకారం గత ఉత్తర్వులను రద్దు చేస్తూ, ఈసారి పూర్తిగా డెడికేటెడ్ కమిషన్ సిఫారసులనే ఆధారంగా తీసుకోవాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగిస్తూ, ఇప్పుడు మొత్తం ఎస్టీ-ఎస్సీ-బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని జిల్లా కలెక్టర్లు మరియు ఎన్నికల అధికారులకు తెలియజేసింది. ఈసారి రిజర్వేషన్లలో కొన్ని మార్పులు తీసుకొచ్చారు. ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లకు 2011 జనాభా గణాంకాలు, బీసీ రిజర్వేషన్లకు కులగణన (సీఈఈఈపీసీ)-2024 సర్వే ఆధారంగానే ఇప్పటి లెక్కలు తీసుకోనున్నారు. సర్పంచ్ రిజర్వేషన్ నిర్ణయాన్ని ఆర్డీవోలు, వార్డు రిజర్వేషన్ కేటాయింపును ఎంపీడీవోలు చేపడతారు. అదే సమయంలో రొటేషన్ పద్ధతి తప్పనిసరిగా కొనసాగించాలని ఆదేశించారు. గత (2019) ఎన్నికల్లో రిజర్వ్ చేసిన సీట్లను పక్కన పెట్టి, మిగతా వార్డులను ప్రస్తుత కేటగిరీలకనుగుణంగా విడగొట్టాలని చెప్పారు. 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న పంచాయతీలు పూర్తిగా ఎస్టీ రిజర్వ్‌గా ఉండాలి. వార్డు సభ్యత్వ రిజర్వేషన్లకు కూడా ఇదే ఈఈఈఈపీసీ సర్వేనే బేస్ గా తీసుకొని, ప్రతి గ్రామంలో ఎస్టీ-ఎస్సీ-బీసీ జనాభాను అవరోహణ క్రమంలో ఉంచాలి. ఆ క్రమం ప్రకారం మొదట ఎస్టీ వార్డులు, తర్వాత ఎస్సీ, తరువాత బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయి. మహిళల కోసం 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉండటంతో, ప్రతీ కేటగిరీలో మహిళ రిజర్వేషన్లను వేరుగా రూపొందించి లాటరీ విధానంతో కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఖరారైన సర్పంచ్, వార్డు రిజర్వేషన్ల గెజిట్ ప్రతులను స్కాన్ చేసి పెన్‌డ్రైవ్‌లో పెట్టి ఈ నెల 24న ఉదయం 10 గంటల లోపు పంచాయతీరాజ్ కమిషనరేట్‌కు పంపాలని ప్రతి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. లాటరీ వ్యవహారం అన్ని పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలని పీఆర్ ఆర్డీ డైరెక్టర్ డా. జి. సృజన సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలోనే

(మిగతా 2వ పేజీలో)



# అందెశ్రీ తెలంగాణ స్వరమూర్తి

కవులు, కళాకారులే ప్రజాసమాజానికి దిశ చూపే శక్తి : సీఎం రేవంత్

రాష్ట్రం ఏర్పడ్డాక కళాకారుల స్వరాన్ని అణచివేయడానికి ప్రయత్నమైందని విమర్శ

'జయ జయహే తెలంగాణ' పాటను ప్రతి పాఠ్యపుస్తక తొలి పేజీలో ప్రచురణ

దళిత వర్గీకరణతో ఎన్నేళ్ల విభేదాలు తీరిపోయాయని వ్యాఖ్య

అందెశ్రీ పేరుతో స్మృతివనం, కవుల కుటుంబాలకు ఆర్థిక అండ ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ : సమాజంలో మార్పు తీసుకు రావడంలో కవులు, కళాకారుల పాత్ర అమోఘమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గూడ అంజయ్య, గద్దర్, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయరాజ్ వంటి సృజనశీలులు తెలంగాణకు నిజమైన ఆభరణాలన్నారు. అందెశ్రీని కోహినూర్ వజ్రంతో పోల్చుతూ, ఆయన పద్యాలు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపినవని కీర్తించారు. రాష్ట్ర నిర్మాణం కోసం జరిగిన ఉద్యమంలో ఎంతో మందిని పోరాటబాట పట్టించింది ఈ తరానికి చెందిన కవులేనని రేవంత్ గుర్తుచేశారు. అవసంమైతే ఇప్పటికీ కవులు ప్రజా సమస్యలపైనే తమ శబ్దాన్ని ఎత్తుతారని తెలిపారు. పాటలు, కవిత్వం, కళఇవన్నీ ప్రజల జీవితాన్ని ప్రతిబింబించే దర్పణమని, ఇలాంటి గొప్ప సృజనకారులు తెలంగాణ నేలలోనే ఎక్కువగా వెలిసారని ఆయన పేర్కొన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తరువాత కవులు, కళాకారుల స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. శనివారం రవీంద్రభారతిలో అద్దూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన అందెశ్రీ సంతాప సభలో

## ప్రపంచ పురోగతికి మోదీ 4 మార్గదర్శకాలు

జీ20 సదస్సులో మోదీ నాలుగు ప్రధాన అభివృద్ధి సూత్రాల ప్రతిపాదన

సంప్రదాయ విజ్ఞానం భద్రపరచాలని ప్రధాని పిలుపు

ఆఫ్రికా యువతకు నైపుణ్యాల పెంపుకు ప్రత్యేక కార్యక్రమం సూచన

ఆరోగ్య అత్యవసరాల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ప్రతిపాదన

డ్రగ్స్-టెర్రరిజం అనుబంధాన్ని నిర్మూలించేందుకు దేశాలు కలవాలని పిలుపు



జోహన్నెస్‌బర్గ్: ప్రపంచ అభివృద్ధి ప్రాధాన్యతలు మారుతున్న నేపథ్యంలో వాటిని తిరిగి విశ్లేషించే సమయం వచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమగ్రత, సుస్థిరత కలిగిన అభివృద్ధి దిశలను అనుసరించాలి అని అన్నారు. నాగరికతలలో నిలిచిన పురాతన విజ్ఞాన సారం ఆధారంగా భవిష్యత్ వృద్ధి నమూనాలు రూపొందించాలని సూచించారు. జీ20 దేశాల అంతటికి ప్రయోజనం చేకూరేలా నలుగురు ప్రధాన మార్గదర్శకాలను సమిట్‌లో ఉంచారు. ప్రపంచ సంప్రదాయ విజ్ఞానాన్ని ఒకే వేదికపై సేకరించి భద్రపర్చడం చాలా అవసరమని ప్రధాని స్పష్టం చేశారు. ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, పర్యావరణం వంటి అంశాల్లో శతాబ్దాలుగా వస్తున్న జ్ఞానాన్ని రికార్డు చేసి రాబోయే తరాలకు అందించే బాధ్యత జీ20కి



## డిసెంబర్ 5లోగా కన్సల్టెంట్ ఎంపికపై ఉత్తమ్ ఆదేశాలు

ఎన్‌డీఎస్ఏ సూచనలతో రిపేర్ పనులకు రూపకల్పన

ప్రాధాన్య ప్రాజెక్టులకు నిధుల లెక్కలు సమర్పించాలని సూచన

పర్యావరణ అనుమతులపై సుప్రీంకోర్టు తీర్పు గుర్తుచేసిన మంత్రి



## అందుకే కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్నాను ::: కడియం శ్రీహరి

సమాధానం ఇచ్చేందుకు సమయం కోరినట్లు తెలిపిన కడియం శ్రీహరి

సభాపతి తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్న కడియం

ఉప ఎన్నికలు వస్తే కచ్చితంగా పోటీ చేస్తానని స్పష్టీకరణ

## కేసుల భారాన్ని తగ్గించటం నా తొలి లక్ష్యం

పెండింగ్ సమస్యలపై దృష్టి సారిస్తానని సూర్యకాంత్ వెల్లడి

మధ్యవర్తిత్వ వ్యవస్థకు పూర్తి ప్రోత్సాహం

దేశవ్యాప్తంగా కోర్టుల నుంచి పూర్తి నివేదికలు తీసుకురానున్నారు

సోషల్ మీడియా విమర్శలు నన్ను కదిలించవని స్పష్టం



న్యూఢిల్లీ: దేశంలో సంవత్సరాలుగా పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించడం తన మొదటి లక్ష్యమని, త్వరిత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నానని త్వరలో పదవీ బాధ్యతలు స్వీకరించబోయే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. నవంబర్ 24న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్న ఆయన, శనివారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో మీడియాతో స్వల్పంగా మాట్లాడారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే తీర్చాల్సిన ప్రధాన అంశాలపై స్పష్టతనిచ్చారు. దేశవ్యాప్తంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు అత్యంత పెద్ద సవాలుగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులోనే దాదాపు 90,000 కేసులు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తుండటాన్ని ఆయన ఆందోళనగా పేర్కొన్నారు. "ఇవి ఇంతలా పెరిగే వరకూ ఏం తప్పు జరిగింది అనేది ఇప్పుడు పరిశీలన అంశం కాదు. కానీ వీటిని



## అడవులు వదిలి వెలుగులోకి రండి

ఎలాంటి మార్గం ద్వారా వచ్చినా మీ రక్షణ బాధ్యత ప్రభుత్వదే: డీజీపీ

డీజీపీ ఎదుట 37 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగుబాటు

లొంగిపోయిన వారిపై ఉన్న 1.41 కోట్లు రివార్డు అందజేత

అజ్ఞాతంలో ఉన్న 59 మందికి కూడా లొంగిపోవాలని పోలీసుల సూచన

# పాత పద్ధతిలోనే పంచాయతీ రిజర్వేషన్లు.. 50% మించకుండా అమలు!

మేకార్తి దినపత్రిక నవంబర్ 22 ప్రతినిధి

50% మించకుండా అమలు.. రొటేషన్ విధానంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా కోటా 2011 జనగణన, 2024 కులగణన డేటాను ఆధారంగా చేసుకోవాలి పంచాయతీరాజ్ శాఖ గైడ్లైన్స్..జీవో 46 విడుదల వార్డు రిజర్వేషన్ల బాధ్యత ఎంపీడీవోలకు, సర్పంచ్ రిజర్వేషన్ల బాధ్యత ఆర్డీవోలకు అప్పగింత హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈసారి పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు అమలుకానున్నాయి. ఎస్టీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించుకుండా చూసుకోవాలని పంచాయతీరాజ్శాఖ స్పష్టంచేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు శనివారం 'జీవో నం. 46' ద్వారా సమగ్ర మార్గదర్శకాలు జారీ చేసింది.సుప్రీంకోర్టు తీర్పు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులకు తగ్గట్టు రూపొందించిన ఈ గైడ్లైన్స్ ఆధారంగా సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో రిజర్వేషన్లపై గతంలో ఇచ్చిన జీవో నంబర్ 42ను రద్దు చేసింది. కొత్తగా ఇచ్చిన జీవో 46 ప్రకారం.. ఎస్టీ, ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించరాదు.సర్పంచ్ రిజర్వేషన్లను ఎస్టీ, ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం.. బీసీలకు 'కులగణన సర్వే-2024' ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలి. వార్డు మెంబర్ల విషయంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల కోసం 'కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే-2024' జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలి. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలి. ప్రతి కేటగిరీలో (ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్) సగం సీట్లు మహిళలకు కేటాయించాలి. గత ఎన్నికల్లో మహిళలకు రిజర్వ్ అయిన వార్డులు లేదా పంచాయతీలు.. ఈ సారి సాధ్యమైనంత వరకు మహిళలకు కేటాయించరాదు. ఈ నాలుగు వర్గాలకు 50 శాతం పరిమితిలోపు రిజర్వేషన్లు పోగా.. మిగిలిన స్థానాలన్నీ జనరల్ స్థానాలుగా ప్రకటించనున్నారు.

సర్పంచ్లకు ఆర్డీవోలు.. వార్డులకు ఎంపీడీవోలు..సర్పంచ్ రిజర్వేషన్లను ఖరారుచేసే బాధ్యతలను ఆర్డీవోలకు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారు బాధ్యతలను ఎంపీడీవోలకు అప్పగించారు. మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ ద్వారా ఖరారు చేయనున్నారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో (ఏజెన్సీ) మాత్రం నిబంధనలు భిన్నంగా ఉంటాయి.100 శాతం గిరిజన జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్తో పాటు వార్డులన్నీ ఎస్టీలకే రిజర్వ్ కానున్నాయి. అక్కడ ఇతర సామాజిక వర్గాలకు పోటీ చేసే అవకాశం లేదు. మొదట జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు (ఎస్టీ, ఎస్సీ, బీసీ) రిజర్వేషన్లు కేటాయించి, వాటిని అవరోహణ క్రమంలో లిస్ట్ తయారు చేస్తారు.గతంలో రిజర్వ్ అయిన సీట్లను తీసేసి, మిగిలిన వాటిలో అత్యధిక జనాభా ఉన్నవాటికి రిజర్వేషన్లు కల్పిస్తారు. ఆ తర్వాత మిగిలిన సీట్లను అన్-రిజర్వ్డ్ కింద ప్రకటిస్తారు. చివరిగా లాటరీ ద్వారా మహిళా కోటాను ఫిక్స్ చేస్తారు. కాగా, వివిధ కారణాల వల్ల 2019 ఎన్నికల్లో అమలుకాలేని రిజర్వేషన్లు యథాతథంగా కొనసాగించవచ్చు. అంతేకాదు, 2019 తర్వాత కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలు, వార్డులకు మాత్రం ఇవే ఫస్ట్ ఎలక్షన్స్ కింద లెక్కలోకి తీసుకుంటారు.ఓటరు జాబితాలు రెడీ గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. గతంలో ప్రచురించిన జాబితాలోని లోపాలను ఎన్నికల సంఘం సూచన మేరకు సరిదిద్దారు. ఓటర్లు ఒక వార్డు నుంచి మరో వార్డుకు మారడం, మ్యాపింగ్లో తప్పులు వంటి వాటిని సరిచేశారు. శనివారం ఓటరు జాబితా సవరణపై వచ్చిన అభ్యంతరాలను డీపీఓలు పరిష్కరించారు. ఈ మేరకు వార్డుల వారీగా మార్పులతో కూడిన ఫైనల్ ఫొటో ఓటర్ల జాబితా రెడీ చేశారు. ఆదివారం గ్రామాల్లో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించేందుకు ఏర్పాట్లు చేశారు.రేపటిలోగా గెజిట్లు




పంపించాలి జిల్లాల వారీగా ఖరారైన రిజర్వేషన్ల గెజిట్ కాపీలను వెంటనే తమకు సమర్పించాలని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన శనివారం మెమో జారీ చేశారు. జీవో ఎంఎస్ నంబర్ 46 ప్రకారం ఖరారు చేసిన రిజర్వేషన్ల జిల్లా గెజిట్ కాపీలను (ఇంక్ సైన్ చేసినవి) మూడు సెట్ల చొప్పున సిద్ధం చేయాలని ఆదేశించారు. స్కాన్ చేసిన కాపీలను పెన్ డ్రైవ్లో వేసుకుని హైదరాబాద్ రావాలని సూచించారు. సోమవారం ఉదయం 10 గంటల కల్లా ఖైరతాబాద్లోని కమిషనర్ కార్యాలయంలో వీటిని అందజేయాలని స్పష్టం చేశారు.ఇప్పటికే ప్రక్రియ పూర్తయిన జిల్లాలవారు 23వ తేదీనే సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆయా జిల్లాల పంచాయతీ ఆఫీసర్లు (డీపీఓలు) స్వయంగా వచ్చి ఈ కాపీలను అందజేయాలని డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా, జిల్లాల నుంచి వచ్చిన గెజిట్లను పరిశీలించడంతోపాటు వాటిని తీసుకోవడానికి పీఆర్ కమిషనరేట్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఆదివారం కూడా సిబ్బంది అందుబాటులో ఉంటారు.1,12,474 పోలింగ్ స్టేషన్లు రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 12,733 గ్రామపంచాయతీలు,1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనుండగా.. రాష్ట్రవ్యాప్తంగా 1,12,474 పోలింగ్ స్టేషన్లు, 15,522 పోలింగ్ ప్రాంతాలను గుర్తించారు. ప్రస్తుతం గ్రామీణ ఓటర్లు 16,703,173 ఓటర్ల ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు81,65,899 మంది, మహిళా ఓటర్లు 85,36, 770 మంది ఉండగా.. ఇతరులు 504 మంది ఓటర్లు ఉన్నారు.

జీవో 46 విశేషాలు..

ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదు.

సర్పంచ్ రిజర్వేషన్లను ఎస్టీ, ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం.. బీసీలకు 'కులగణన సర్వే-2024' ప్రకారం కేటాయించాలి.వార్డు మెంబర్ రిజర్వేషన్లకు ఎస్టీ, ఎస్సీ, బీసీలకు కులగణన సర్వే-2024 ను ప్రామాణికంగా తీసుకోవాలి.

ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలి. గతంలో వచ్చిన రిజర్వేషన్లు ఈసారి కేటాయించరాదు.ప్రతి కేటగిరీలో (ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్) సగం సీట్లు మహిళలకు కేటాయించాలి.మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ ద్వారా ఖరారు చేయాలి.100 శాతం గిరిజన జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ తో పాటు వార్డులన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయాలి.మొదట జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు కేటాయించి, అవరోహణ క్రమంలో పంచాయతీల లిస్ట్ తయారు చేయాలి. అందులోంచి గతంలో రిజర్వ్ అయిన స్థానాలను తీసేసి, మిగిలిన వాటితో లిస్టు తయారు చేయాలి.చివరిగా లాటరీ ద్వారా మహిళా కోటాను ఫిక్స్ చేయాలి.

## అంగరంగ వైభవంగా పడిపూజ మహోత్సవం

- శ్రీశ్రీశ్రీ శాంతి స్వరూపులు రాజు గురు స్వామి ఆధ్వర్యంలో
- అయ్యప్ప నామస్మరణ తో మారుమోగిన ప్రాంగణం
- గురుస్వాములు, అయ్యప్ప మాలదారులు, భక్తులు 1000 పైగా హాజరు

మేకార్తి దిన పత్రికా :ముస్తాబాద్





సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లోని చెర్వాపూర్ గ్రామంలో కన్య స్వాముల అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ముస్తాబాద్ శాంతి స్వరూపులు శ్రీశ్రీశ్రీ రాజు గురు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ తో పాటు కరీంనగర్,మెదక్,రంగారెడ్డి, సిద్దిపేట,సిరిసిల్ల, నిజామాబాద్, జిల్లాల గురు స్వాములు,మాలాధారణ స్వాములు,భక్తులు సుమారు 1000 మంది పైగా పాల్గొన్నారు.రచయిత గాయకులు,గజ్జల శ్రీను గురు స్వామి శబరిమల భజన బృందంతో అయ్యప్ప నామస్మరణ తో ప్రాంగణం మారుమోగింది.అయ్యప్ప పాటలు ఆకట్టుకున్నాయి. కోదాడ వాస్తవ్యులు శబరిమల భజన బృందం పాటలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.అయ్యప్ప శరణు తో ప్రాంతము శబరిమల లో ఉన్నాము అనే భావన కలిగిందని భక్తులు ఆనంద వ్యక్తం చేశారు.అనిపించింది పాత స్వాములు సివిల్ సాములు పత్రిక మిత్రులు మీడియా మిత్రులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు స్వామివారికి అభిషేకాలు పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు.పడి పూజ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా దుబ్బాకలో వెలిసిన వెంకటేశ్వర స్వామి వారి అర్చకులు చైర్మన్, డైరెక్టర్ లు పుర ప్రముఖులు, ... మూర్తి రాజేందర్ రెడ్డి కన్నె స్వామి మూర్తి కిరణ్ రెడ్డి కన్నె స్వామి పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం లో మహిళలకు పెద్ద పీట

మేకార్తి దినపత్రిక నవంబర్ 23
జనగామ ప్రతినిధి కర్రోల్ల అన్నమ్మ.



జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మహిళలు ఆర్థిక అభివృద్ధి మరియు తెలంగాణ సంప్రదాయం అక్కచెల్లెళ్లకు సోదరులు చీరలు పెట్టే ఒక సంప్రదాయం ఉందని ఆ సాంప్రదాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికొనసాగిస్తున్నారని అన్నారు.
అదేవిధంగా రాష్ట్రం లో మహిళలకు పెద్ద పీట వేస్తూ అనేక రకాలుగా అభివృద్ధి పనులు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి ఆనందం ,తాండ్ర రాములు, కంసాని భాస్కర్ రెడ్డి, బెల్నే సుధాకర్,బత్తుల లక్ష్మీనారాయణ, జిట్టే బాలకుమార్, పత్తి నరేందర్, ఎస్.కె పాషా,మహిళా కాంగ్రెస్ నేతలు తాండ్ర కౌసల్య, వివో అబ్జల్ బీ, వహీదా,మహిళా సంఘాల నేతలు రేణుక,లక్ష్మీ,స్వరూప, అండాలు ,,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలిగా ఎన్నికైన తుమ్మంట అంక్షరెడ్డికి అభినందనలు - బైరి ప్రవీణ్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 23 ద
సిద్దిపేట మండల రిపోర్టర్ రంజిత్ కుమార్

నిన్నటి రోజున తేదీ 22 నవంబర్ 2025 రోజున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెలువరించిన ఉత్తర్వులలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమితురాలైన సోదరి తుంకుంట అంక్షరెడ్డి కి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నట్టుగా సిద్దిపేట డిసిసి లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది బైరి ప్రవీణ్ కుమార్ పత్రికేయా ముఖంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బైరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సోదరి ఆంక్షరెడ్డి చాలా చిన్న వయసులో అత్యంత కీలక బాధ్యతలకు నియమితురలైందని. అయినప్పటికీ తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తుందని తనకు విశ్వాసం ఉందన్నారు. ఇందుకు అవసరైన మెళకువలు తమ తండ్రి గారైన తుమ్మంట నర్సారెడ్డి నుండి బాల్యంనుండే గ్రహిస్తున్నదని అన్నారు. అంతేకాక తను అంచలంచెలుగా పార్టీలో మరియు ప్రజా హృదయాల్లో ఉన్నత శిఖరాలకు ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ బైరి నాగమణి, సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు గుండబోయిన రాజు మరియు లీగల్ సెల్ న్యాయవాదులు అఫ్సర్, నాగరాజు, రమేష్, కరీం, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 35 వేల రూపాయలు అందజేసిన రేషన్ డీలర్లు.

మేకార్తి దినపత్రిక నవంబర్ 23
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా ఆపన్న హస్తం గ్రూపు సభ్యుడు అక్కన్నపేట మండలం కుందన వాణి పల్లె గ్రామ డీలర్ సీతారాములు అకాల మరణం చెందిన సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆపన్న హస్తం క్రింద 35 వేల రూపాయలను అఖిల తెలంగాణ రేషన్ డీలర్ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్. సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణులపల్లి చంద్రం అక్కన్నపేట మండల అధ్యక్షులు మాకా రమేష్ హుస్నాబాద్ మండలం మాజీ అధ్యక్షులు చేతన్ అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమాఖ్య అధికార ప్రతినిధి దీప్లా నాయక్ అక్కన్నపేట మండల రేషన్ డీలర్లు శివకుమార్ సమ్మయ్య పాల్గొనడం జరిగింది ఇప్పటివరకు ఆపాన హస్తం నలుగురు మరణించడం జరిగింది. అట్టి వారిలో సహజమరణానికి 35000 గాను యాక్సిడెంట్లు మరణానికి 50వేల రూపాయలుగా ఆపన హస్తం గ్రూపు సభ్యులు నిర్ణయించడం జరిగింది అపర్ణ హస్తము ఆడిటింగ్ అధికారిగా పాక రమేష్ ను నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులు దొమ్మాటి రవీందర్ తెలియజేశారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 23 ముస్తాబాద్




ముస్తాబాద్ మండల కేంద్రంలో మరియు మండలాల్లోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదాన్ని తీసుకొని రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పెట్టిన ప్రతి పథకంలో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళ మూర్తులను ముందుండి నడిపిస్తుంది అన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు ఎంతో మేలు చేసింది మరియు 500 కే సిలిండర్ అలాగే 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు మహిళా అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయి అన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పావలా వడ్డీ రుణాలను గత ప్రభుత్వం నీరుగార్చిన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పావుల వడ్డీ రుణాలను ఇందిరా మహిళా శక్తి స్వశక్తి గ్రూప్ లలో జమ చేసింది అన్నారు అదేవిధంగా మహిళలకు మహిళా సంఘాల ద్వారా ఐకెపి సెంటర్లను మరియు పెట్రోల్ పంపులను ఇస్తూ మహిళల అభివృద్ధిలో ప్రభుత్వం తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా నాయకులు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతికి బాట

**- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ ఘన ప్రారంభం**

**నమస్తే ఇందూర్: హనుమకొండ**

మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో శనివారం ఘనంగా ప్రారంభమైంది. నక్కలగుట్టలోని డీసీసీబీ బ్యాంక్ హాల్‌లో వరంగల్ జిల్లా కార్యక్రమం, హరిత కాకతీయ హోటల్‌లో హనుమకొండ జిల్లా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కలెక్టర్ సత్యశారద దేవి, స్నేహ శభరీష్, జేసీ సంధ్యారాణి కలిసి జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు నాణ్యమైన చేనేత చీరలను ఉచితంగా అందజేయడం ఈ పథక ముఖ్య ఉద్దేశమని నాయకులు వివరించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ చీరల పంపిణీ ప్రారంభమైన విషయాన్ని గుర్తుచేశారు. “మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది” అని నేతలు స్పష్టం చేశారు. మహిళా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం అనే భావంతో అనేక పథకాలను




తీసుకొస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంప్రదాయంలో ఆడబిడ్డకు చీర, సారె పెట్టడం ఒక శుభాచారం అని, ఆ భావనతోనే కోటి మహిళలకు కోటి చీరలు ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రంలోని పలు జిల్లాల మహిళా సమాఖ్యల ప్రతినిధులకు చీరలను అందజేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇందిరాగాంధీ పరిపాలన బలహీన వర్గాల కోసం సువర్ణయుగమైందని, ఆమె స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్లు, జీరో వడ్డీ రుణాలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి అనేక ప్రజా ప్రయోజన నిర్ణయాలు తీసుకుంటున్నదని చెప్పారు. మహిళలను బస్సుల యజమానులుగా చేయడం ద్వారా ఆర్థిక పురోగతికి శ్రీకారం చుట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

# ఇస్లాం నగర్ లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 22 వేములవాడ రూరల్**



అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని ఇస్లాం నగర్ కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు రాష్ట్రంలో 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని అన్ని వర్గాల వారికి భరోసా కల్పిస్తుందని అన్నారు..ఇస్లాం నగర్ ప్రజలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు..నేటీ నుండి వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూస్తున్నదని చెప్పారు..ప్రభుత్వం అందజేసే పథకాలకు ప్రజలకు చేరవేసేలా చూడాలని సూచించారు త్వరలోనే ఇస్లాం నగర్ లో కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..పలు డ్రైనేజీ సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతామని తెలిపారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన అధికారులు**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 23 సిరిసిల్ల ప్రతినిధి**



పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు.కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 5000 రూపాయలు అందజేత.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల చేర్యాల పట్టణంలోని తూర్పు గుంటూరు పల్లికి చెందిన ఎలా శ్రీదేవి అమ్మ మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న పల్ల రాజేశ్వర్ రెడ్డి వారిని పరామర్శించి సహాయం ఐదు వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకుగారి శ్రీధర్ రెడ్డి. చేర్యాల పట్టణ మాజీ ఉపసర్పంచి మంచాల కొండయ్య. మాజీ కౌన్సిలర్ మంగోల్ చంటి నాలుగు మండలాల యూత్ అధ్యక్షులు శివగారి అంజయ్య. బిఆర్ఎస్వి చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం,పార్టీ మూడో వార్డు అధ్యక్షులు భూమిగారి రాజేందర్ బాచి తదితరులు పాల్గొన్నారు.

# గోవా టూర్ కు బయల్దేరిన సిరిసిల్ల డిపో ఆర్టీసీ బస్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23 సిరిసిల్ల ప్రతినిధి**



టిజీఎస్ఆర్టీసీ సిరిసిల్ల బస్ డిపో నుండి డిలక్స్ బస్ నాలుగు రోజుల గోవా టూర్ ను డిపో మేనేజర్ ప్రకాశ రావు అధ్వర్యంలో శనివారం పట్టణంలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి ప్రయాణికులతో కొబ్బరికాయ కొట్టి బస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ మురుడేశ్వర్, గోకర్ణ, గోవా, పండరీపూర్, తుల్జాపూర్, గానుగాపూర్, బీదర్ లోని నరసింహస్వామి ఆలయం, లు దర్శనం నిమిత్తం సిరిసిల్ల డిపో నుండి డీలక్స్ బస్ ను ఏర్పాటు చేసి శనివారం సాయంత్రం 4.00 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి బయలుదేరి పైన తెలిపిన ఆలయాల దర్శనాల అనంతరము మంగళవారం రాత్రికి సిరిసిల్ల కు చేరుకుంటుదాని ఇందుకుగాను ఒక్కరికి ఛార్జీ 3900/- రూపాయలు నిర్ణయించడం జరిగిందని డిపో మేనేజర్ ప్రకాశ రావు తెలిపారు.అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం అతి త్వరలో ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం, అయోధ్య ,కాశి ,రామేశ్వరం, భద్రాచలం, ఈ దర్శనాలతో పాటు ప్రయాణికులు కోరుకున్న విధంగా కూడా ప్రత్యేక ప్యాకేజీలు కలవు. పూర్తి వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు
9959225929,6304171291
9063403778,9440009059,9063152130ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వర్జిలాల్, ట్రాఫిక్ ఇంచార్జి బాపురెడ్డి, ఏడీసీలు ఆనందం శ్రీనివాసరావు, పాపారావు, టెంపుల్ టూర్ ప్యాకేజ్ ఇంచార్జ్ సంతోష్ నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు, సిరిసిల్ల కొత్త బస్టాండ్ అభివృద్ధి కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు కార్లు తృటిలో తప్పిన ప్రమాదం



**మేకార్తి దినపత్రిక నవంబర్ 23 కొండగట్టు**

కొండగట్టు అంజన్న ఆలయంలో పూజల కోసం వెళ్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాన్వాయ్కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడురులో ఈ ప్రమాదం జరిగింది. కాన్వాయిని ఒక కారు ముందు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో, వెనుక వస్తున్న కార్లు కూడా ఒకదానికొకటి ఢీకొని, ఎయిర్ బ్యాగ్లు తెరుచుకున్నాయి. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే సహా ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

**- తెలంగాణ లేబర్ యూనియన్ (టి.ఎల్.యు)**
**- రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ కరీంనగర్**



కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరి స్తోందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయని.వాటిని తక్ష ణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. వీటి ద్వారా కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతారని, దినసరి లేబర్ కు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని.బడాబాబుల చేతిలో లేబర్ కోడ్ ఉండిపోతుంది అని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకపోతే కార్మిక ఉద్యమం చేపడతామని ఆదివారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23 ముస్తాబాద్**




ముస్తాబాద్ మండల కేంద్రంలో మరియు మండలాల్లోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదాన్ని తీసుకొని రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పెట్టిన ప్రతి పథకంలో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళ మూర్తులను ముందుండి నడిపిస్తుంది అన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు ఎంతో మేలు చేసింది మరియు 500 కే సిలిండర్ అలాగే 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు మహిళా అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయి అన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పావలా వడ్డీ రుణాలను గత ప్రభుత్వం నీరుగార్చిన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పావుల వడ్డీ రుణాలను ఇందిరా మహిళా శక్తి స్వశక్తి గ్రూప్ లలో జమ చేసింది అన్నారు అదేవిధంగా మహిళలకు మహిళా సంఘాల ద్వారా ఐకెపి సెంటర్లను మరియు పెట్రోల్ పంపులను ఇస్తూ మహిళల అభివృద్ధిలో ప్రభుత్వం తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా నాయకులు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నిక అయినా తూముకుంట ఆకాంక్ష రెడ్డి ని కలిసి శాలువా తో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పనైనది కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్ మరియు వడ్రోజు శంకరాచారి కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కలిసినారు డిసిసి అధ్యక్షులు ఆకాంక్ష రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు అన్ని నియోజకవర్గాల అన్ని మండలాల నాయకులతో కలిసి పని చేస్తానన్నారు పార్టీకి మరింత పూర్వవైభవం తెస్తారని అన్నారు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని అన్నారు

# పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 23 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంతరం ఎస్పీ ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు.కార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐ కిరణ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ అధికారి, పద్మ, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే శరణం అయ్యప్ప.. అయ్యప్ప స్వామికి జై

**– నేడే శ్రీ అయ్యప్ప స్వామి , గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా ....**

**– శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి చే యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ఉదయం 10.26 నిమిషాలకు...**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా , అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా , పూలు , విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల 26 నిమిషాలకు శ్రీ శ్రీ అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహెూత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా



పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్రహవనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపన ము, ధ్యానాది వాస, శయ్యదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అల్పాహార, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామిల మార్గనిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకల్లో ,సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

మందమర్రి లోని ఈరోజు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారి ఆదేశానుసారం మందమర్రి పట్టణంలోని మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందచేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, మంకు రమేష్ ఎండీ, జావిద్ ఖాన్, మాయ తిరుపతి, కడారి జీవన్ కుమార్ బొల్గాం భద్రయ్య గౌడ్ అన్నం మధుకర్, వెంకటేష్, సతీష్నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వేల్పుల సుధాకర్ కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన వేల్పుల సుధాకర్ మృతికి సంతాపం తెలియజేస్తూ కూటమి నేతలు మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రం నాలుగు లేబర్ కోడ్ ల అమలు ను బి ఎం ఎస్ స్వాగతిస్తుంది

**– బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**




కేంద్రం నాలుగు లేబర్ కోడ్ ల అమలు ను బి ఎం ఎస్ స్వాగతిస్తుందనీబిఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో స్థానిక బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ గా మాట్లాడుతూ కార్మిక రంగానికి ఇది చారిత్రాత్మకమైన రోజు భారతదేశం లో ఇంత పెద్ద కార్మిక సవరణ ఇదే మొదటిసారి అన్నారు. ఇందులో వేతనాల కోడ్ 2019, సామజిక భద్రతా కోడ్ 2020, లను సంపూర్ణంగా స్వాగటిస్తూ, పారిశ్రామిక సంబండల కోడ్ 2020, మరియు వృత్తి పరమైన భద్రతా, ఆరోగ్యం, పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్ 2020 ల విషయం లో బి ఎం ఎస్ జాతీయ నాయకత్వం సవరణలు కోరదమైనది దీనికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాండవీయ సానుకూలంగా స్పందించి పార్లమెంట్ సమావేశాల ముందు సవరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కోడ్ ల అమలు కారణంగా దేశ వ్యాప్తంగా కార్మిక వర్గానికి సామజిక భద్రత తో పాటు న్యాయం జరుగుతుంది అన్నారు. ప్రతి కార్మికునికి నియామక పత్రాలు, కనీస వేతనం, పిఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లభిస్తాయి, నిర్థిష్ట పనిగంటలు దాటితే అదనపు వేతనం చెల్లించాలి. నేటి నుండి కార్మికులకు హక్కు గా రావాల్సినవి ఈ కోడ్ ల ద్వారా లభిస్తాయి అన్నారు.గిగ్ , ప్లాట్ ఫామ్ వర్కర్స్ కి బిఎంఎస్ చొరవతో సామజిక భద్రతతో పాటు పిఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌకర్యాలు చేర్చడం జరిగిందన్నారు.తెలంగాణ లో కార్మికుల ఆర్థిక వెనుక బాటుకు కారణం రాష్ట్ర ప్రభుత్వాలే, ఎన్ని సార్లు కనీస వేతనం చట్ట సవరణ కోసం విన్నవించినా పెడ చెవిన పెట్టి కార్మిక వర్గాన్ని విస్మరించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలా వ్యవస్థలో వాటర్ ట్యాంక్ పట్టించుకోని అధికారులు..

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



బిబిపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలో గల ఈ వాటర్ ట్యాంక్ 1992 లో ప్రారంభించబడింది మొదట గ్రామానికి మొత్తం ఈ ట్యాంక్ ద్వారానే నీటిని సరఫరా చేసేవారు ఆ తరువాత పెరిగిన అవసరాల నిమిత్తం ఇంకా రెండు ట్యాంకులు నిర్మించారు. కానీ ఇప్పుడు ఈ ట్యాంక్ శిథిల వ్యవస్థలో కనీసం శుభ్రం చేయడానికి ట్యాంక్ పైన కి వెళ్లడానికి కూడా వీలు లేకుండా ఉంది. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు కోరారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు అధికారులు స్పందించి ఇప్పటికైనా నూతన వాటర్ ట్యాంక్ నిర్మించాలని గ్రామస్తులు కోరారు.

## ఎలక్ట్రిక్ ఆటోలు, బైకులు లబ్ధిదారులకు అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

**– స్త్రీనిధి ద్వారా ఋణ సహాయం**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆవరణలో స్త్రీ నిధి ద్వారా ఋణ సహాయం కింద ఎలక్ట్రికల్ ఆటోలు, బైకులను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీనిధి తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో కొనసాగుతున్న అత్యున్నత సహకార క్రెడిట్ సొసైటీ, జిల్లాలోని మహిళా స్వయం సహాయక బృందాలకు ఎస్.హెచ్.జి.ఎస్.రుణాలను అందిస్తూ, పేదరిక నిర్మూలనలో ముఖ్యపాత్ర పోసిస్తోందన్నారు.సహకార సంఘాల కింద నమోదైన స్త్రీనిధి, బ్యాంకింగ్ రంగంలోని క్రెడిట్ ను సమర్ధంగా భర్తీ చేస్తూ, మహిళల జీవనోపాధి అభివృద్ధికి వివిధ ఆదాయ కార్యక్రమాలకు ఆర్థిక మద్దతు అందిస్తోందన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని కామారెడ్డి, లింగంపేట్, రాజంపేట, దోమకొండ, బిక్నూర్ మండలాలకు చెందిన మొత్తం 11 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల స్త్రీనిధి బ్యాంకు ఆర్థిక సహకారంతో 2 ఎలక్ట్రిక్ ఆటోలు, 9 ఎలక్ట్రిక్ బైకులు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో స్త్రీ నిధి బ్యాంకు అందిస్తున్న ఈ సహాయం కీలక పాత్ర పోషిస్తోందని ఈ వాహనాల పంపిణీ తో గ్రామీణమహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వారిలో ఆర్థిక స్థిరత్వం సాధనకు మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి , స్త్రీనిధి జెడ్ ఎమ్ రవికుమార్ , స్త్రీనిధి ఆర్.ఎం. కిరణ్ , అలాగే డిపిఎం లు, ఏటీఎం లు, సి సి లు, వివో.ఏ.ఎస్. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ట్రైబల్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర సమావేశం

**– క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మాళోత్ విజయ్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



హన్మకొండ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సంగం బలోపేతానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంఘంలో క్రమశిక్షణను మరింత పటిష్టం చేయాలనే నిర్ణయంతో, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కమిటీ అధికారికంగా క్రమశిక్షణ కమిటీను ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా న్యూస్9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ మాళోత్ విజయ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ వెంకన్న ప్రకటించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష%–%కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి జిల్లాల ఇంచార్జులు, మహిళా విభాగానికి చెందిన నేతలు సహా పలువురు పాల్గొన్నారు.

## మహిళ మండల సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ:.



**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

దోమకొండ మండల మహిళ సమాఖ్య ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ అంజలి శ్రీనివాస్ మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ " ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. మహిళల సంక్షేమతో పాటు ఆర్థిక ఉన్నత కలిగించే కార్యక్రమంలో చేపట్టడం ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తూ రాజకీయాల్లోని మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించడం కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారే పెట్టి గౌరవించాలన్న తపనతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలన్న నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. దోమకొండలో 807సంఘాలు, 8420 సభ్యులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐరన్ నరసయ్య డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు షమ్మీ, ఆదేపు శంకర్ రెడ్డి, సీసీలు శ్రీనివాస్ కృష్ణా రామకృష్ణ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో శనివారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేయడం జరిగింది.










ముస్తాబాద్ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గౌరవ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ రాజు గురుస్వామినీ ఈరోజు కలిసి పలకరించడం జరిగినది మేకార్తి దినపత్రిక తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎండి

# గుండ్లపల్లి నుండి గన్నేరువరం వరకేనా రోడ్డు...?

**– పొత్తూర్ మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



గౌరవ ఎమ్మెల్యే గారు గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు గతంలో మానకొండూరు ఎమ్మెల్యే మాజీ డాక్టర్ రసమయి బాలకిషన్ వినోద్ కుమార్ గారు గతంలోనే డబల్ రోడ్డును 77కోట్లు సాంక్షన్ చేశారు అవి పనులు కూడా కొనసాగుతున్నాయి ఇప్పుడు మీరు వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది డబ్బులు లేవని గన్నేరువరం వారికి రోడ్డు వేస్తాము అనడంలో అంతర్గతం ఏంటో? అంటున్నారు అంటే మా ఇల్లంతకుంట పైన చొక్కారావు పల్లె పైన మీకు ప్రేమ లేదా? గన్నేరువారం వరకే వేయిస్తానడం సిగ్గుచేటు అని, నువ్వు గన్నేరువరం కే కాకుండా ఇల్లంతకుంట మండలానికి కూడా ఎమ్మెల్యేవనీ విషయం మర్చిపోవద్దని హితవు పలికారు.గుండ్లపల్లి నుంచి పోత్తూరు వరకు వెంటనే డబుల్ రోడ్డు వేయాలి. లేకపోతే ఇల్లంతకుంట మండలంలో ఎక్కడ కూడా తిరుగ నీయమని హెచ్చరించారు. గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు రోడ్డు కొనసాగకపోతే మళ్లీ పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం ఖబర్దార్ కవ్వంపల్లి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశ్విని శ్రీనివాస్, గుంటి ఆంజనేయులు, బండారి మహేష్, రోండ్ల కరుణాకర్ రెడ్డి, పట్నం మహేందర్, తోడేటి సతీష్, తిరుమల్, అభి, సతీష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు...

# మా బడికి ఉపాధ్యాలు కావాలి

**మా బడికి పారాడి గోడ కావాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన మహిళలు...**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**




ఇల్లంతకుంట, మండలం బోటి మీది పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఉపాధ్యాయుడు 30 మంది విద్యార్థులకు బోధించాల్సి వస్తోందని, చదువు నాణ్యత దెబ్బతింటోందని పేర్కొన్నారు. మరో ఉపాధ్యాయుడిని తక్షణం నియమించాలంటూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వారు వినతిపత్రం అందజేశారు.పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో చెట్ల పొదలు పెరిగి పాములు కనిపించడం విద్యార్థుల భద్రతకు ప్రమాదమైందని మహిళలు తెలిపారు. చిన్న పిల్లలు భయంతో పాఠశాలకు రావడానికే వెనుకాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంపౌండ్ వాల్‌ను అత్యవసరంగా నిర్మించాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య మహిళల సమస్యలను విని వెంటనే ఎంఈఓతో ఫోన్‌లో మాట్లాడి ఉపాధ్యాయుడు, కాంపౌండ్ వాల్ అంశాలపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లేకపోవడంతో చిన్నారులు కూడా ప్రభుత్వ పాఠశాలకే రావాల్సి వస్తోందని, అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# జిల్లా నూతన ఎస్పీగా నితికా పంత్ ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

ఆసిఫాబాద్ జిల్లా కొత్త ఎస్పీగా నితికా పంత్ ఐపీఎస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమెకు పోలీస్ గౌరవ వందనం ఇచ్చి, అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.




పోలీసుల ప్రధాన ధ్యేయం ప్రజల భద్రత : ఎస్పీ నితికా పంత్ ఈ సందర్భంగా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ మాట్లాడుతూ ం బాలికలు, మహిళల భద్రతతో పాటు జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు శాఖ యొక్క ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించడం తమ లక్ష్యమని తెలిపారు.

**అక్రమాలకు కఠిన చర్యలు తప్పవు**

జిల్లాలో నిషేధిత మత్తుపదార్థాలు, అక్రమ వ్యాపారాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. మహిళలు, బాలికల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత, సామాజిక, మతపరమైన దూషణలు, తప్పుడు ప్రచారం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. జిల్లాలో శాంతి భద్రతలను భంగపరిచే ప్రయత్నాలను కఠినంగా అణచివేస్తామని నితికా పంత్ స్పష్టం చేశారు.

**ఎస్పీ నితికా పంత్ సేవల వివరాలు**

సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డీసీపీగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేసిన ఆమె ప్రస్తుతం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు

# మహిళలే ఈ దేశ అసలైన నిర్మాతలు.. మార్గదర్శకులు..

**– మహిళా ఉన్నతే..సమాజ ప్రగతి.లిదేశ పురోగతి.**
**– వారు బలంగా ఉంటేనే.. జాతి నిర్మాణపు పునాదులు బలంగా ఉంటాయి..**
**– ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



చెన్నరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయడమే మన ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న.ఇందిరా మహిళ శక్తి చీరలు కార్యకర్తలతో కలిసి పాల్గొని చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, భూ-మాతకు ఉన్నంత ఓపిక మహిళలకు ఉంటుందని, మహిళలు చదువులో రాణిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని, మహిళల ప్రగతి దేశ ప్రగతి అని అన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను మహిళలు పంట చేనుల వద్ద కట్టేవారని, ప్రస్తుతం నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, చీరల పంపిణీతో చేనేత కార్మికులకు కూడా ఉపాధి లభించిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకు వెళ్తున్నామని అన్నారు.మన నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు కేసీఆర్ పాలించి అప్పుల కుప్పగా మార్చాలని, కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచు కోవడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు పనిచేస్తూ ప్రతి ఒక్కరిని కలుస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మహిళల పేరు మీదుగానే ఇస్తున్నామని,ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆడబిడ్డల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి మంది మహిళలను కోటీశ్వర్ల ను చేయడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు, క్యాంటిన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ, ఆర్ టి సి బస్సులకు యజమానులు చేయడం, వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నది. అంతేకాకుండా ఆడబిడ్డల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రూ.500 కి గ్యాస్ సిలిండర్లు లాంటి అనేక పథకాలను అందిస్తున్నది మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,తహసిల్దార్ అబిద్ అలీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్,గోపాల్ నాయక్, వెంకట్ రెడ్డి, వీరారెడ్డి,రమేష్,హరీష్,ఏవో గోపాల్ రెడ్డి జిల్లా నాయకులు మండల,వివిధ గ్రామాల అధ్యక్షులు సమైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచ పరివర్తన్‌తో సమాజంలో పరివర్తన

**– గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్**
**– పంచ పరివర్తనతో సమాజంలో మార్పు , చైతన్యం**
**– ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి , పాక సత్యనారాయణ, డా.రమణాచారి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు

# నేటి తహసీల్దార్ కార్యాలయం ముట్టడి విరమణ

**– ఆదివాసి రైతూ కీ న్యాయం చేస్తాము అని హామీ ఇవ్వడంతో విరమిస్తునట్లు తెలిపిన తుడుందేబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్**
**– ఆదివాసి రైతు భూమిలో వెళ్లొద్దు అని మండల రెవెన్యూ అధికారులకి తెలియజేస్తాను అని చెప్పడంతో విరమిస్తున్నట్లు ప్రకటన**
**– ఆదివాసి భూములను అన్యాక్రాంతం చేయాలనీ ప్రయాత్నాలు ఊరుకునేది లేదని స్పష్టం చేసిన తుడుందేబ్బ నాయకులు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో నేడు జరగాల్సిన ముట్టడి కార్యక్రమ ఆలోచనను విరమించుకొంటున్నట్లు తుడుందేబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఆదివాసి రైతూ భూమిని స్థానిక రెవిన్యూ అధికారులూ అక్కడ ఉన్నటువంటి దాభను తొలగిచి స్వాధీనం చేసుకోవాలని ప్రయాత్నాలు చేసినందుకు నిరసనగా న్యాయం కోసం ముట్టడి కార్యక్రమము చేపడుదం అని ప్రకటించడం జరిగిందీ కానీ సంబంధిత అధికారులకు, ఆర్డీవో కార్యాలయంలో తుడుందేబ్బ నాయకులు మరియు భూ బాధితులు వెళ్లి భూమీ యొక్క పత్రాలను అందించి తరతరాలుగ తతముత్తతలా కాలం నుంచి భూమీ సాగు చేస్తున్న ఆదివాసి రైతు భూమిని స్వాధీనం చేసుకోవడం అంటే ఆదివాసి రైతును మొసం చేసినట్టే అని తెలుపడంతో ఆర్డీవో గారూ మాట్లాడుతూ మండల రెవిన్యూ అధికారులతో మాట్లాడుతున్నానని రైతూ కీ న్యాయం చేస్తామని వారిని కలగజోసేకోవద్దు ఆని చెప్తానని హామీ ఇవ్వడంతో నేటి ముట్టడి కార్యక్రమాన్ని విరమణ చేస్తున్నట్లు తెలిపారు.. మళ్ళీ ఆదివాసి రైతు భూమీ జోలికి వస్తె తరువాతా పరిణామాలు వెరే విధంగ ఉంటాయని అన్నారు... అమాయక ఆదివాసుల పై అన్యాయం చేసేందుకు ప్రయత్నాలు చెస్తే ఊరుకునేదే లేదూ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తుడుందేబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతీ, కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జలపత్ రావు, వాంకిడి మండల తుడుందెబ్బ ఉపాధ్యక్షులు మడవి బందు, తుడుందేబ్బ మండల నాయకులు దూర్వ భాను ప్రకాష్, సిడాం భీంరావు, ఆత్రం గోవింద్ రావు భూ బాధితులు, స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోపలు కుటుంబాలను పరామర్శించిన కొండూరి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు లింగన్నపేట ముస్తఫానగర్ గ్రామాలలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పరామర్శించి ఓదార్చి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించారు వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్, అభిలాష్ ఐలేని నర్సింగరావు నాయకులు లింగన్న గారి దయాకర్ రావు బండ రమేష్ సింగారపు నాగరాజ్ గౌడ్ రెడ్డిమల్ల రాజనర్సు గంద్యడపు రాజు బరిగల అభిలాష్ కృష్ణమూర్తి దోసల శంకర్ దోసల రాజు పాపగారి శ్రీనివాస గౌడ్ శివరాత్రి నరసయ్య కుడుకల తిరుపతి దోమకొండ హనుమయ్య ఐలేని రాజేశ్వరరావు చెవుల మల్లేశం దండవేణి మీను గోపాల్ తదితరులు ఉన్నారు



# మంత్రి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



ఈనెల 28న కరీంనగర్ లో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సు ఆహ్వానం పలికిన గవర్నర్ గారిచే రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని ఆహ్వానం పలికి మంత్రిగారి చేతుల మీదుగా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేశారు

ఈరోజు హైదరాబాదులోని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి బంజారాహిల్స్ లోని మంత్రి క్వార్టర్ లో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ఆవిర్భావ రాష్ట్ర సదస్సు ఆహ్వానం పలికి వారి చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు మంత్రి గారిని కలిసిన వారిలో వారితో రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్ల పెళ్లిసంధ్య గారు ఈనెల 28 కరీంనగర్ లోని కళాభారతిలో జరిగే తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆవిర్భావ రాష్ట్ర సదస్సుకు రావాలని మంత్రి గారిని తెలంగాణ సాంస్కృత సారధి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల గారిని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర సంచాలకులు నరసింహా రెడ్డి గారిని కార్యక్రమానికి రావాలని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్ల పెల్లి సంధ్య గారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారులు ఎంతోమంది ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . రాష్ట్రంలో బోనాల పండుగకు బతుకమ్మ వేడుకలకు కళాకారులకు తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ద్వారా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈనెల 28న కరీంనగర్ లోని కళాభారతిలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అధిక సంఖ్యలో జానపద సకల వృత్తి కళాకారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కళాకారులు ఎద్దు మమత కేశ బోయిన రమ ఈర్ల స్వాతి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుంది ఎమ్మెల్యే జారె

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



దమ్మపేట మండలం మొండివర్రె కాలనీ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడిన ఇండ్లు పునాది దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పునాది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం శ్రీరామపురం లింగాలపల్లి జమేదార్ బంజర మందలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల 47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా భావించి ప్రతి గ్రామాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ గారు మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి గారు మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి గారు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వ సభ్య సమావేశం 03-12-2025 (బుధవారం) ఉదయం 10:00 గంటలకు సుబేదారిలోని సమీకృత కార్యాలయ భవనం (కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్) లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు %ఉ% జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు నిర్ణయించబడింది. ఈ నేపథ్యంలో,సర్వ సభ్య సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు,కార్యక్రమ నిర్వహణపై చర్చించడానికి శనివారం రెడ్ క్రాస్ భవన్‌లో చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్వ సభ్య సమావేశం విజయవంతంగా నిర్వహించడంపై, అలాగే రెడ్ క్రాస్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత

**- అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా : ఇల్లంతకుంట మండలంలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం




ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య, వైస్ ఛైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# బీసీల రిజర్వేషన్: సగం జనాభా పావు వంతు ప్రయోజనం!

**- రాజ్యాంగ హామీపై రాజకీయాల నీడ ఉపవర్గీకరణకు వారధి ఎప్పుడు?**

**- గట్ల శ్రీనివాస్ జర్నలిస్ట్**

**- రాజ్యాంగ స్ఫూర్తి అమలులో నీరసం**



దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీలు) కి భారత రాజ్యాంగం ఆర్టికల్ 15(4), 16(4)ల ద్వారా "సమాన అవకాశాలు ప్రత్యేక రక్షణ" హామీ ఇచ్చింది. కానీ అమలు దశలో లోపాలు, రాజకీయాల కలయిక, నిధుల లేమి వల్ల ఈ రిజర్వేషన్ల అసలు ప్రయోజనం చాలావరకు కాగితాలపైనే మిగిలిపోయింది. మండల్ ప్రభావం కానీ ఇంకా అందని కోనాలు 1979-80లో మండల్ కమిషన్ నివేదిక అమలు తర్వాత కేంద్రంలో 27% రిజర్వేషన్ బీసీలకు లభించింది. అయినా ఉన్నత స్థాయి సేవల్లో బీసీ ప్రాతినిధ్యం ఇంకా తక్కువ యుపిఎస్సి, నేషనల్ ఇనిస్టిట్యూషన్లలో బీసీ అభ్యర్థుల శాతం ఆశించిన స్థాయికి చేరలేదు గ్రామీణ బీసీలకు విద్యా ఆర్థిక కల్తీలు ఇంకా తీవ్రమే రిజర్వేషన్ ఉన్నా ఉద్యోగాలు ఎక్కడ?

**నిపుణుల విశ్లేషణ ప్రకారం:**

సివిల్ సర్వీసులలో బీసీ ఉద్యోగులు 10-12%కే పరిమితం ఉన్నత విద్యలో అవకాశాలుమౌలిక వసతుల కొరత కారణంగాఅందరికీ అందడం లేదు బీసీ కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు అవసరాలకు సరిపోవడం లేదు హాస్టల్స్, స్కాలర్‌షిప్స్, కోచింగ్ సెంటర్లలో తీవ్రమైన లోపాలు బీసీ ఉపవర్గీకరణ ఎందుకు అత్యవసరం? తెలుగు రాష్ట్రాల్లో బీసీలు ఎ, బి, సి, డి, ఈ, వర్గాలుగా విభజించినా ఆ విభజనలోని అంతర్గత అసమానతలు రోజురోజుకూ పెరుగుతున్నాయనేది వాస్తవం. బీసీ-ఎ బీసీ-సి అత్యంత వెనుకబడ్డ వర్గాలైన వీరు, ఇతర బలమైన కులాల పోటీలో ముందుకు రాలేకపోతున్నారు. బీసీ-డి తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పెద్ద వర్గం. కానీ ం "పెద్ద వర్గంలో చిన్న గొంతుల నొక్కుడు" స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని కులాలు అభివృద్ధి చెందినా, చిన్న కులాలు ఇంకా వెనుకబడిపోయాయి. నిపుణుల మాట"యథార్థ సామాజిక న్యాయం రావాలంటే శాస్త్రీయ ఉపవర్గీకరణ తప్పనిసరి."బీసీ హక్కులు రాజకీయాల బారిన జనాభా లెక్కింపు దాటవేత దేశంలో బీసీలు 50% పైగా ఉన్నారని అనేక అధ్యయనాలు చెబుతున్నా, ప్రభుత్వాలు బీసీ జనగణనకు ముందుకు రావడం లేదు. కారణం రిజర్వేషన్లు పెంచాల్సిన వాస్తవ బాధ్యత. ఎన్నికల తర్వాత హామీల మందగింపు ఎన్నికల సమయంలో బీసీలకు పెద్ద పెద్ద హామీలు కానీ అమలులో మాత్రం నామమాత్రం. కమిషన్ సిఫార్సులపై రాజకీయాల ముద్ర బీసీ కమిషన్ నివేదికలు చాలా సందర్భాల్లో రాజకీయ లాబీలకు అనుగుణంగా అమలవుతున్నాయన్న విమర్శ ఘాటుగా వినిపిస్తోంది. నిపుణుల సూచనలు నిజమైన పరిష్కారం ఇదే

1. దేశవ్యాప్తంగా బీసీ జనాభా లెక్కింపు ఖచ్చితమైన డేటా ఆధారంగా మాత్రమే నిజమైన రిజర్వేషన్ల పంపిణీ సాధ్యం.

2. శాస్త్రీయ ఉపవర్గీకరణ అత్యంత వెనుకబడిన వారికి ప్రత్యేక కోటా ముఖ్యంగా బీసీ-ఎ, బీసీ-సి, బీసీ-డిలో చిన్న కులాలకు ప్రత్యేక శాతం కేటాయింపు.

3. రాష్ట్ర బీసీ కమిషన్లకు రాజ్యాంగబద్ధ హోదా సిఫార్సులు అమలు కానట్లయితే ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండే విధానం రావాలి.

4. బీసీ కార్పొరేషన్లకు స్థిర పూర్తి నిధులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి కోసం సంవత్సరానికి కనీస నిధుల చట్టబద్ధ హామీ.

ముగింపు బీసీల పురోగతి లేకుండా దేశంలో సమానత్వం, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం లాంటి సంకల్పాలు అసంపూర్ణమే. రిజర్వేషన్ హక్కులు కేవలం కాగితాలకే పరిమితం కాక ప్రతి బీసీ కుటుంబానికి చేరినప్పుడే రాజ్యాంగ స్వప్నం నిజమవుతుంది. తాత్కాలిక హామీలకన్నా స్థిరమైన భాగస్వామ్యం, సమాన అవకాశాలే దేశాన్ని ముందుకు నడిపిస్తాయి.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- హనుమకొండ కలెక్టర్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల వినతి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**

ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాలను ఆపేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు వినతి పత్రం అందజేశాయి. ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలను వెంటనే మూసివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ప్రారంభిస్తామని సంఘాలు హెచ్చరించాయి. శనివారం హన్మకొండ కలెక్టరేట్ వద్ద ఎస్‌ఎఫ్ఐ, పీడీఎస్యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్బీ తదితర సంఘాల నేతలు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. అనుమతుల్లో ఉన్న పేర్లకు తోడు ఐఐటీ, నీట్, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్, ఈ-టెక్నో వంటి ఆకర్షణీయ పదాలు జోడించి తల్లిదండ్రులను మోసం చేస్తున్నట్లు వారు ఆక్షేపించారు. ఎఫ్ఆర్‌సి అనుమతి లేకుండా ప్రతి సంవత్సరం 10%-%15 శాతం వరకూ ఫీజులను ఇష్టారీతిలో పెంచుతున్నట్లు, అడ్మిషన్, పరీక్ష, స్పోర్ట్స్, కంప్యూటర్, లైబ్రరీ, డెవలప్‌మెంట్ పేర్లతో అదనపు వసూళు కొనసాగిస్తున్నట్లు వినతిలో వివరించారు. ట్రస్టులు, సొసైటీల పేరుతో నడుస్తున్న అనేక పాఠశాలల్లో ఆడిట్‌లు లేకపోవడంతో కోట్ల రూపాయల బ్లాక్ మనీ తిరుగుతోందని, వెంటనే సమగ్ర ఆడిట్లు నిర్వహించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఫీజుల్లో 50 శాతం టీచర్ల వేతనాలకు వినియోగించాలనే నిబంధన ఉన్నా,




చాలాచోట్ల కనీస వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నాయని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అందించడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు లేకపోవడం, తగిన గ్రౌండ్, వాష్‌రూమ్ సౌకర్యాలు లేకపోవడం, పుస్తకాలు%-%యూనిఫార్మ్‌లను పాఠశాలలే బలవంతపు విక్రయం చేయడం వంటి లోపాలను కూడా సంఘాలు ప్రస్తావించాయి. ఈ అక్రమాలను ప్రశ్నించే విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలకు పాఠశాల యాజమాన్యాలు బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఒకే పేరుతో పలుచోట్ల నడుస్తున్న పాఠశాలల వివరాలు, ఫోటోలు కూడా కలెక్టర్‌కు సమర్పించారు. అక్రమాలు నిరూపితమైతే అనుమతులు రద్దు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేశాయి. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్బీ రాష్ట్ర కార్యదర్శి హకీమ్ నవీద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 23**



మండలంలోని కుమ్మరి కుంట్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ 58వ జన్మదిన సందర్బంగా పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం 3000 రూపాయలు సహాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండె రామ నర్సయ్య ప్రవీన్ కుమార్ (ఐపీఎస్ ఆర్టిడి ) 58వ జన్మదిన సందర్భంగా కుమ్మరి కుంట్ల జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో లో ఉన్న పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం సమయంలో అల్పహ్హారం కోసం 3వేలు డొనేట్ చేయడం జరిగింది. అలాగే శనివారం పండ్లు పంపిని చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మరియు స్వేరో క్రాప్స్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ. అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ డం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత





దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా ఆహ్లాదబరితంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ. 48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ. 150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్-సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



## సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి
# ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 S స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కేరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమానులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com